క్లుప్తంగా

ఘనంగా పీర్ల ఊరేగింపు



అగరంపేటలో పీర్ల ఊరేగింపు

నింద్ర: మండలంలోని అగరంపేట గ్రామంలో పీర్ల పండుగ ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం పీర్లను గ్రామంలో వేడుకగా ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు పీర్లకు పూజలు చేశారు. తొమ్మిదో రోజున ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆదివారం ఉదయం అగ్నిగుండ ప్రవేశం, అగ్నిస్నానాలు నిర్వహిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని పీర్ల చావిడిని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

పీహెచ్‌సీ వైద్యాధికారిగా జయకుమార్



పాలసముద్రం: మండలంలోని పాలసముద్రం పీహెచ్‌సీకి రెండో వైద్యాధికారిగా జయకుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆరోగ్య శాఖలో జరిగిన బదిలీలో సత్యసాయి జిల్లా నుంచి పాలసముద్రం పీహెచ్‌సీ వైద్యాధికారిగా వచ్చామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి నిత్యం వైద్య సేవలు అందజేస్తామని తెలిపారు.

నేడు వైఎస్‌ఆర్ సీపీ విస్తృతస్థాయి సమావేశం



తులసియాదవ్, అన్బలగన్

పాలసముద్రం: మండల కేంద్రంలో ఆదివారం చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుచేస్తూ బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమంతో పాటు, పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశామని శనివారం మండల కన్వీనర్ తులసి యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్ తెలిపారు. ఈ సమావేశానికి విశిష్ట అతిథులుగా మాజీ డిప్యూటీ సీఎం కె.నారాయణస్వామి, జీడీ నెల్లూరు ఇన్‌చార్జి కృపాలక్ష్మి విచ్చేయనున్నారు. కార్యక్రమానికి పార్టీలో పదవులు పొందిన ప్రతి ఒక్కరు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి, నియోజకవర్గ నాయకులు విచ్చేసి, విజయవంతం చేయాలని కోరారు.

104 వైద్య పరీక్షలకు విశేష స్పందన



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ మోహన్‌క్రిష్ణ

పాలసముద్రం: మండలంలోని శ్రీకావేరిరాజుపురం ఆరోగ్య ఉపకేంద్రం ఆవరణలో శనివారం నిర్వహించిన 104 వైద్య పరీక్షలకు విశేష స్పందన వచ్చిందని వైద్యాధికారి మోహన్‌క్రిష్ణ తెలిపారు. వైద్య పరీక్షలకు వచ్చిన వారితో డాక్టర్ మోహన్‌క్రిష్ణ ప్రస్తుత సీజన్‌లో దోమలు, ఈగలతో విష జ్వరాలు పెరుగుతాయన్నారు. అదేవిధంగా కలుషిత నీరు, ఆహారంతో అతిసారం వ్యాప్తి చెందుతుందన్నారు. తాగునీటిని కాచి వడబోసి తాగాలని తెలిపారు. దగ్గు, జ్వరం ఎక్కువగా ఉంటే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అనంతరం 30 మందికి బీపీ, షుగర్ చెక్ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఈఓ శరవణన్, ఎంఎల్‌హెచ్‌పీ సునీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కందులకు అనుకూల కాలం

పాలసముద్రం: వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా కంది సాగు చేసుకోవచ్చని వ్యవసాయాధికారి ఢిల్లీప్రసాద్ అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో వర్షాలకు జూన్, జూలై నెలల్లో సాధారణంగా సాగు కంది పంటను సాగు చేస్తారు. వర్షాలు అనుకూలంగా లేక పోవడంతో ప్రస్తుతం ఆగస్టు సెప్టెంబర్ నెలలో మండలంలో 986 హెక్టార్లలో ప్రత్యామ్నాయంగా కంది సాగు చేయడానికి రైతులు సిద్ధమయ్యారు.

ప్రత్యామ్నాయ పంటగా కంది పంట సాగుకు ఇదే అనువైన సమయం. విత్తనం ఎంపిక, ఎరువుల పంటగా కంది సాగుకు ఇదే అనువైన సమయం. విత్తనాల ఎంపిక, ఎరువుల యాజమాన్యంలో కొద్దిపాటి మెళకువలు పాటిస్తే గణనీయంగా లాభాలు గడించవచ్చంటున్నారు. కంది సాగులో ఇలా పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చు వ్యవసాయాధికారి ఢిల్లీప్రసాద్ వివరించారు.

1)విత్తన రకాలు: పల్నాడు ఎల్‌ఆర్‌జీ 30.ఎల్‌ఆర్‌జీ 38.ఎల్‌ఆర్‌జీ 66.ఎంఆర్‌జీ 66.డబ్ల్యూఆర్‌జీ 27.డబ్ల్యూఆర్‌జీ 53.సూర్య(ఎంఆర్‌జీ1004) వంటి రకాల కంది పంటలు సాగు చేసుకోవచ్చు.

2)విత్తే విధానం: ఎరకారు 6 నుంచి 8 కిలోలు విత్తనాలను విత్తుకోవాలి. అయితే తొలకరిలో లాగా కాకుండా ఈ నెలలో విత్తేటప్పుడు సాళ్ల మధ్య దూరం తగ్గించి 40–80.10 సెంటీమీటర్ల దూరంలో విత్తుకోవాలి.

3)ఎరువుల యాజమాన్యం: ఎకరానికి సుమారు రెండు టన్నులు పశువుల ఎరువు వాడాలి.ఇలా చేస్తే భూమి భౌతికశక్తి పెరుగుతుంది. భూసారాన్ని దీర్ఘ కాలం కాపాడుకోవచ్చు. సూక్ష్మధాతులో చేసి సవరించుకోవచ్చు ఎకరానికి 16 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వారం చొప్పున దుక్కిలో వేయాలి. భాస్వరాన్ని సింగిల్ సూపర్ ఫాస్పేట్ రూపంలో అందిస్తే మొక్కకు గంధకం కూడా అంది దిగుబడి 20–25 శాతం పెరుగుతుంది. విత్తిన వెంటనే లేదా మరుసటి రోజు ఎకరాకు లీటర్ నుంచి 1.5 లీటర్ల పెండిమిథాలిన్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.



రైతులు సాగు చేసిన కంది పంట, (ఇన్‌సెట్) లేత ఆకులు గుడ్ల మరియు గింజలు తినుటకు వున్న పురుగు

4)తెగుళ్ల నివారణ: కందికి వివిధ దశలలో నష్టం కలగజేసే చీడపీడలు వ్యాపిస్తాయి. వీటిలో మారుకా మచ్చల పురుగు, ఎండు తెగులు ప్రధానమైనవి. సెప్టెంబర్‌లో వేసినప్పుడు డిసెంబర్, జనవరి నెలలో పూతకు వస్తుంది. కాబట్టి శనగ పచ్చ పురుగు ఉధృతి తక్కువ చేయడానికి మందులు పిచికారీ చేయాలి.

5)మారుకా వచ్చల పురుగు: తల్లి పురుగు పూమొగ్గలు, లేత ఆకులు, పిందెలపై 2నుంచి 15 గుడ్లు పెడుతుంది. గుడ్ల నుంచి నాలుగైదు రోజుల్లో పిల్లలు బయటకు వస్తాయి. ఈ పురుగులు మొగ్గ, పూత, పిందె దశల్లో ఆశించి ఎక్కువ నష్టం కలిగిస్తాయి. ప్రతి దశలో పూలను గూడుగా చేసి లోపలి పదార్థాలను తింటుంది. కాయలు తయారయ్యేటప్పుడు వాటిని దగ్గరకు చేర్చుతాయి. అలా దగ్గరగా చేర్చిన కాయలకు గూడు కట్టి రంధ్రం చేసి లోపలికి పోయి గింజలను తింటాయి.

6) నివారణ: మారుకా మచ్చల పురుగు నివారణకు పూతకు ముందే ఐదు శాతం వేపగింజల కషాయాన్ని లీటర్ నీటితో 2.5 మిల్లీలీటర్ల క్లోరిపైరీఫాస్‌లేదా ఒక గ్రాము ఎసిఫేట్ లేదా 2.5 మిల్లీలీటర్ల క్వినాల్‌ఫాస్‌తో కలిపి పిచికారి చేయాలి.ఈ మందులతో పాటుగా ఉదర స్వభావం కలిగిన డైక్లోరోఫాస్ మందును మిల్లీలీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు స్పైనోసాడ్ 0.4 మిల్లీలీటర్లు లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు, ఫ్లూబెండామైడ్ 0.15 మిల్లీలీటర్లు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన మొక్కలు పూర్తిగా కాని మొక్కలో కొంత భాగం కాని వాడి ఎండిపోతాయి.ఎండిన మొక్కలను పీకి కాండం మొదలు భాగం చీల్చి పరిశీలిస్తే గోధుమ వర్ణపు నిలువు చారలు కనిపిస్తోంది.

మాక్రోఫోమినా ఎండుతెగులు: ముదురు మొక్కల కాండంపైన నూలు కండె ఆకారం కలిగిన ముదురు గోధుమ వర్ణపు మచ్చలు కనిపిస్తాయి. ఈ మచ్చ చుట్టూ గోధుమ వర్ణం. మధ్య భాగం తెలుపు వర్ణంలో ఉంటాయి. ఈ తెగులు సోకిన మొక్కలు ఎండిపోతాయి. ఒక్కొక్కప్పుడు కొన్ని కొమ్మలు మాత్రమే ఎండిపోతాయి.

ఇలా నివారణ: ఎండు తెగులు ఐసీపీఎల్85063(లక్ష్మి విత్తనం తట్టుకుంటుంది. మాక్రోఫోమినా ఎండుతెగులు ఎంఆర్‌జీ 66.'సూర్య (ఎంఆర్‌జీ 1004) రకాలు తట్టుకుంటాయి. ఎండు తెగులు వచ్చే ప్రాంతాల్లో ఇటువంటి రకాలనే వేయాలి. తెగులు ఎక్కవ ఉన్న పొలంలో వర్షపునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ట్రైకోడెర్మా విరిడి జీవ నియంత్రణ శిలీంద్ర పొడి మందు కిలో విత్తనానికి 10 గ్రాములు లేదా కార్బండిజం రెండు గ్రాములు కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేస్తే ఎండు తెగులును నివారించవచ్చు.

నేడు రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో

నగరి: పట్టణ పరిధిలోని మాజీ మంత్రి ఆర్కే రోజా నివాస కార్యాలయం వద్ద ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ మున్సిపల్, మండల అధ్యక్షులు రమేష్‌రెడ్డి, తిరుమలరెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి అధ్యక్షతన మాజీ మంత్రి ఆర్కేరోజా సమక్షంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ కమిటీలు, అనుబంధ కమిటీల నాయకులు, బూత్ కమిటీల నాయకులు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని కోరారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ

వెదురుకుప్పం: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ పురుషోత్తం అన్నారు. శనివారం మండలంలోని నల్లవెంగనపల్లె పంచాయతీ కేవీఎం అగ్రహారం గ్రామంలో ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నివాసాల వద్ద చెత్త, మురుగు పేరుకుపోకుండా చేయాలన్నారు. డంపింగ్‌యార్డుల్లో వర్మి కంపోస్టు తయారు చేసి ఎరువులను రైతులకు అందించాలన్నారు. ట్యాంకులను నిత్యం శుభ్రం చేసుకోవాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా అంటువ్యాధులను నియంత్రించాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనరసింహ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ సీపీ అనుబంధ విభాగాల కమిటీల నియామకం



కొత్తపల్లి శ్యామ్, బి.సుబ్బనాయుడు

శ్రీరంగరాజపురం: వైఎస్‌ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శ్రీరంగరాజపురం మండల పార్టీ అనుబంధ కమిటీల నియామకం ఉత్తర్వులను పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం విడుదల చేసింది.

మండల యువజన విభాగం: అధ్యక్షుడిగా సి.జ్ఞానేంద్రరెడ్డి, ఉపాధ్యక్షులుగా సిద్ధయ్య, రాజన్, ప్రధాన కార్యదర్శిగా పేతురు, ప్రకాష్, వేంకటపతి, నరేంద్ర, కార్యదర్శులుగా వేంకటేశులు, ఈశ్వర్‌రెడ్డి, గణేష్.బాబు, ఉదయ్‌కుమార్, కార్యనిర్వాహక సభ్యులుగా ప్రవీణ్, జానకిరామ్, కుమార్, లక్ష్మయ్య, సుకన్య, రాజేష్, బాబు నియమితులయ్యారు.

మండల ఎస్సీ సెల్ విభాగం: మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కొత్తపల్లి శ్యామ్, ఉపాధ్యక్షులుగా అల్లిమూత్తు, శేఖర్, ప్రధాన కార్యదర్శిగా పన్నీర్, చిరంజీవి, రామకృష్ణయ్య, రాజయ్య, కార్యదర్శులుగా హరిబాబు, నరేష్, ఆనందయ్య, బాలాజీ, లక్ష్మయ్య, కార్యనిర్వాహక సభ్యులుగా మర్రియమ్మ, రాజమ్మ, గోపాల్, రాధాకృష్ణ, మణి, జయకుమార్, జగదీష్ నియమితులయ్యారు.

మండల బీసీ సెల్ విభాగం: మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా కుమార్, ఉపాధ్యక్షులుగా బాలాజీ, మనోహర్, ప్రధాన కార్యదర్శి డి.బాబు, కె.బాబు, సుధ, సుబ్రమణ్యం, కార్యదర్శులుగా ఓ.సుబ్రమణ్యం, మేఘనాథం, దాము, ప్రభాకర్, అబ్దుల్, కార్యనిర్వాహక సభ్యులుగా సుదర్శన్, పారిజాతం, చంద్రబాబు, బాలాజీ, చిరంజీవి, ఇంద్రకుమార్, ఢిల్లీ నియమితులయ్యారు.

మండల క్రిస్టియన్ విభాగం: క్రిస్టియన్ విభాగం అధ్యక్షుడిగా ఏకాంబరం, ఉపాధ్యక్షుడిగా బాబు, ప్రధాన కార్యదర్శిగా ఆశీర్వాదం, భాస్కర్‌రావు, శోభ, యువరాజ్, కార్యదర్శులుగా మోహన్, వేణు, మురుగేష్, బురస, మదన్ కుమార్, కార్యనిర్వాహక సభ్యులుగా పళని, రాజ, అబురు, మంజుల, గోపి, సౌందర్‌రాజు, గిరి నియమితులయ్యారు.

మహిళా విభాగం: మహిళ విభాగం మండల అధ్యక్షురాలిగా నీల, ఉపాధ్యక్షులుగా అంబిక, దేశమ్మ, ప్రధాన కార్యదర్శులుగా జ్యోతి, సావిత్రి, సుబ్బమ్మ, నీలమ్మ, కార్యదర్శులుగా కళావతి, గోవిందమ్మ, లక్ష్మమ్మ, సుధారాణి, కాంచన, కార్యనిర్వాహక సభ్యులుగా మునిరత్నమ్మ, యశోదమ్మ, సులోచన, మరియామ్మ, కంచన, సావిత్రి, అములు నియమితులయ్యారు.

మైనారిటీ విభాగం: మైనారిటీ విభాగం మండల అధ్యక్షుడిగా మహ్మద్ మాది, ఉపాధ్యక్షులుగా ఫాజిల్, తానిష్‌బాషా, ప్రధాన కార్యదర్శులుగా అదమ్, అరుణ్ భాషా, మస్తాన్‌బాషా, ఖాదర్‌బాషా, కార్యదర్శులుగా నాగుర్‌బాషా, రాషీద్, సయద్ బాషా, రహ్మాన్, సల్మాన్‌ఖాన్, కార్యనిర్వహకులుగా మాబాషా, అబ్దుల్, ఢిల్లీరాణి, ఖలీల్‌బాషా, మహ్మద్‌బాషా నియమితులయ్యారు

పంచాయతీరాజ్ విభాగం: పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడిగా అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులుగా శీనయ్య, సుమన్, ప్రధాన కార్యదర్శులుగా బాలాజీ, వేంకటేష్, తోలబ్బయ్య, నరసింహులు, కార్యదర్శులు ఈశ్వర్, చిన్నబ్బ, దాములెడ్డి, లోకేష్‌రెడ్డి, దొరస్వామి, కార్యనిర్వాహక సభ్యులుగా కుమార్‌రెడ్డి, నాగరాజు, జ్యోతి, మురగేష్, గోవిందయ్య, కె.నాగరాజు, విశ్వనాథం నియమితులయ్యారు.

రైతు విభాగం: మండల రైతు విభాగం అధ్యక్షుడిగా బి.సుబ్బనాయుడు, ఉపాధ్యక్షుడిగా శివలింగం, ప్రధాన కార్యదర్శులుగా పరంధామరెడ్డి, నారాయణరెడ్డి, మేఘనాథం, సుబ్రమణ్యం, ప్రసాద్‌రెడ్డి, కార్యదర్శులుగా నారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, వేంకటేష్, వేంకటేష్‌రెడ్డి, వేణురెడ్డి, కార్యనిర్వాహక సభ్యులుగా చిన్నబ్బమండడి, సుబ్రమణ్యం, సుధారాణి, శ్రీనివాసులురెడ్డి, పాపయ్య, కరుణ, సుబ్బారెడ్డి నియమితులయ్యారు.

సోషియల్ మీడియా: సోషియల్ మీడియా మండల అధ్యక్షురాలిగా గీత, ఉపాధ్యక్షులుగా లక్ష్మణ్‌రెడ్డి, విజయ, ప్రధాన కార్యదర్శులుగా వరదయ్య, మునస్వామి, వినోద్, తేజోప్రీతి, కార్యదర్శులుగా జ్యోతి, చంద్రశేఖర్, వినాయక, ఢిల్లీరెడ్డి, ఆనంద్, కార్యనిర్వాహక సభ్యులుగా హేమలత, చిన్నరెడ్డి, తేజ, మునిరెడ్డి, శివయ్య, నాగరాజు నియమితులయ్యారు

మామిడి రైతులను ఆదుకోవాలి



పెనుమూరులో విలేకరుల సమావేశం

పెనుమూరు(కార్వేటినగరం): ఎప్పుడూ లేనివిధంగా జిల్లాలో తీవ్రంగా నష్ట పోతున్న మామిడి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వైఎస్‌ఆర్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహాసముద్రం దయాసాగర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పెనుమూరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 70 శాతం మంది రైతులు మామిడి పంటపై ఆధారపడి ఉన్నారని, అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సొంత జిల్లాను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలన్నారు. ఈ నెల 9వ తేదీ చిత్తూరు జిల్లాలో మామిడి రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకోవడానికి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్‌ఆర్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బంగారుపాళ్యం రానున్నారని, ఈ కార్యక్రమానికి వైఎస్‌ఆర్ సీపీ కార్యకర్తలు, అభిమానులు, యువత, ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రేపు జాబ్‌మేళా

వెదురుకుప్పం: మండల కేంద్రంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ(ఐటీఐ) ఆవరణలో సోమవారం ఉదయం 9.30 గంటలకు జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సుబ్రమణ్యం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్‌మేళాకు వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఐటీఐ పాస్ అయి 18 సంవత్సరాలు నిండిన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లను జిరాక్స్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. వివరాలకు 95337 23022, 95333 94950 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

స్క్రాచ్‌కార్డులతో మోసం



మాట్లాడుతున్న కుప్పయ్య

గంగాధరనెల్లూరు: టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఏమాత్రం తీసిపోకుండా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ థామస్ గత ఎన్నికల్లో స్క్రాచ్ కార్డుల పేరుతో మోసం చేశారని వైఎస్‌ఆర్ సీపీ జిల్లా క్రియాశీలక కార్యదర్శి కుప్పయ్య తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలే లక్ష్యంగా ఒక్కొక్క ఓటరుకు రూ.5 వేలు విలువగల స్క్రాచ్ కార్డులను ఆశ చూపి ఎన్నికల్లో మోసపూరితంగా గెలిచి, నేడు ప్రజలకు నగదు వేయకుండా మోసం చేశారని ఆయన అన్నారు. గంగాధరనెల్లూరు మండలంలోని ఎస్.ఎస్.కొండ వద్ద ఏర్పాటు చేసిన చంద్రబాబు ఇంటింటికి నయవంచన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ థామస్, అతని అనుచరులు నియోజకవర్గంలో అవినీతిని ప్రోత్సహిస్తున్నారని, అభివృద్ధిని మాత్రం గాలికి వదిలివేశారన్నారు. ఈ ఒక్క ఏడాదిలోనే ప్రజలు అవినీతి పాలనపై విసిగిపోయారన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్నా అరాచకం, దౌర్జన్యాలను, ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు తదితర విషయాలను వైఎస్‌ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. గత జగనన్న పాలనకు, నేడు కూటమి పాలకు మధ్య తేడాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.

విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి



విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన

నగరి: పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర సమితి పిలుపు మేరకు నగరి విద్యుత్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో కోట్లాది రూపాయల భారం ప్రజలపై మోపిందన్నారు. ఎన్నికల వాగ్దానాలను మరచి విద్యుత్ చార్జీల భారాన్ని మోపడం ముమ్మాటికీ ప్రజలను మోసగించడమే అన్నారు. ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో 4 సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపిందన్నారు. గృహ వినియోగాలకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమైందన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని, అవసరమైతే పగలగొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సీపీఐ మండల కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ, సహాయ కార్యదర్శి బందారు శివ, రైతు సంఘం మండల కార్యదర్శి బి.రామాంజనేయులు, సమైక్య నాయకురాలు సరస్వతి, బొమ్మక్క, నల్లమ్మ, లక్ష్మీదేవి, లలితమ్మ, గోపాల్ నాయక్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

రైతుల భవిష్యత్తే లక్ష్యం

గంగాధరనెల్లూరు: రైతుల భవిష్యత్తే సహకార సంఘం ప్రధాన లక్ష్యమని గంగాధరనెల్లూరు సింగిల్ విండో పర్సన్ ఇన్‌చార్జి శ్రీనివాసులురెడ్డి అన్నారు. 103వ అంతర్జాతీయ సహకార సంఘ దినోత్సవం సందర్భంగా గంగాధరనెల్లూరు సింగిల్ విండో కార్యాలయంలో సహకార సంఘ జెండా ఎగురవేసి మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సింగిల్ విండో సీఈఓ విజయ్‌కుమార్‌రెడ్డి, డీసీసీబీ బ్యాంకు మేనేజర్ గోమతి, బ్యాంకు సూపర్ వైజర్ విజయ, సింగిల్ విండో స్టాఫ్ అసిస్టెంట్ మునస్వామి, సిబ్బంది బాబు, హరిబాబు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ లేదు.. మోసమే గ్యారెంటీ



చంద్రబాబు మోసాల క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, కృపాలక్ష్మి, సమావేశానికి హాజరైన నాయకులు

- మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు
- జీడీనెల్లూరులో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం
- కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, నియోజకవర్గ ఇన్‌చార్జి కృపాలక్ష్మి

గంగాధరనెల్లూరు: ఇష్టం వచ్చినట్టుగా మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన మోసగాళ్లు చంద్రబాబు, కూటమి ప్రభుత్వంలోని నాయకులని మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, నియోజకవర్గ ఇన్‌చార్జి కృపాలక్ష్మి ధ్వజమెత్తారు. శనివారం గంగాధరనెల్లూరు మండలంలోని వింజం పంచాయతీ సిద్దేశ్వర స్వామి కొండ ఆలయ సమీపంలోని ఓ కళ్యాణ మండపంలో వైఎస్‌ఆర్ సీపీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఎంపీపీ అనిత, నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో, క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పేరుతో ప్రజలందరికీ వెన్నుపోటు పొడిచి సీఎం కుర్చీ ఎక్కగానే చంద్రబాబు మేనిఫెస్టోని చెత్తబుట్టలో పడేశారన్నారు. ఓటీపీలతో, రిజిస్ట్రేషన్లు చేయించి బాండ్లు కూడా ఇచ్చారని వాటన్నిటిని కూటమి ప్రభుత్వం నాయకులు గ్రామాల్లోకి వచ్చినప్పుడు చూపించి నిలదీయాలని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ప్రజలను మోసగించిన విధానాన్ని గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లి, ప్రజలందరికీ చైతన్యం కలిగించాలని కోరారు. క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేస్తే చంద్రబాబు చేసిన మోసాలు వస్తాయని వాటన్నిటిని ప్రజలందరికీ తెలియజేసేలా మండల, గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి చంద్రబాబు చేస్తున్న మోసాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఎంపీపీ అనిత, మాజీ రాష్ట్ర గ్రీనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, నాయకులు ముని రాజారెడ్డి, చిన్నమ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వీరక నెల్లూరు కోదండన్, మాజీ మండల కన్వీనర్ సురేంద్రరెడ్డి, నియోజకవర్గ యువత అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, వింజం గ్రామ సర్పంచ్ రామక్క, మాజీ సర్పంచ్ గోవిందన్, ఎంపీటీసీ హనీఫ్ బాషా, బాల, సుబ్రమణ్యం, చంద్రా రెడ్డి, ఆర్టీఐ అధ్యక్షుడు ఢిల్లీ కుమార్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఏకాంబరం, జిల్లా బూత్ కన్వీనర్ వెంకటేష్ రెడ్డి, అంబోదరపల్లి బాబురెడ్డి, గోవిందరెడ్డి, వెంకటేష్ రెడ్డి, వేల్కూరు కుట్టి తదితరులు పాల్గొన్నారు.

బాబు మోసాలను ఎండగడుదాం



మండల, గ్రామస్థాయి వరకు చంద్రబాబు చేసిన మోసాలను ఎండగడుదాం. అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు. గత ప్రభుత్వంలో వంద శాతం హామీలు నెరవేర్చగా, నేడు అడిగితే రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో కేసులు దౌర్జన్యం, సాక్షాత్తు చంద్రబాబే హామీలు అడిగిన వారికి నాలుక మందం అనడం దౌర్భాగ్యం.

–కృపాలక్ష్మి, వైఎస్‌ఆర్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, జీడీనెల్లూరు

కలిసికట్టుగా పనిచేద్దాం



మండల వ్యాప్తంగా 32 పంచాయతీల్లోని నాయకులంతా ఏకతాటిపైకి వచ్చి రానున్న కాలంలో చంద్రబాబు చేసిన మోసాలను ఎండకడుదాం. అధికారం ముందు ఒకలాగా అధికారం వచ్చాక ఒకలాగా మాట్లాడుతున్న చంద్రబాబును గ్రామస్థాయి వరకు ప్రజలందరినీ చైతన్యపరిచేలా సమావేశాలు ఏర్పాటు చేద్దాం. ఇంటింటికీ మన ప్రభుత్వం పేరుతో వస్తున్న నాయకులను గ్రామాల్లోని గ్రామస్తులు, మహిళలు నిలదీసి హామీలు నెరవేర్చి రావాలని డిమాండ్ చేయాలి.

–కేఆర్ వెంకటరెడ్డి, వైఎస్‌ఆర్ సీపీ మండల కన్వీనర్, జీడీనెల్లూరు

రాబోయేది మన ప్రభుత్వమే..



చంద్రబాబు మొదటి నుంచే మోసపూరితమైన వ్యక్తి. సొంత మామనే వెన్నుపోటు పొడిచి పార్టీని లాక్కొన్న సంగతి ప్రజలందరికీ తెలిసిందే. గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలతోపాటు రెండింతలు, మూడింతలు అమలు చేస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి నేడు అమలు చేయకపోవడం దుర్మార్గం. హామీలు నెరవేర్చిన జగనన్న ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉన్నాడు. రానున్న 2029 ఎన్నికల్లో నియోజకవర్గంలో కృపాలక్ష్మి, రాష్ట్రంలో జగనన్నని సీఎంగా చేయడానికి కృషి చేసి, సుభిక్ష పాలనను సాధిస్తాం.

–అనిత, ఎంపీపీ, జీడీ నెల్లూరు

దౌర్జన్యంతో రాజ్యమేలుతున్నారు



కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి ప్రజలు, వైఎస్‌ఆర్ సీపీ నాయకులపై రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో అరాచకాలు, దౌర్జన్యాలు చేస్తూ రాజ్యమేలుతున్నారు. అభివృద్ధి చేయకుండా గత ప్రభుత్వంలోని నాయకులపై వివిధ రకాల నేరాలు మోపుతూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా ఏకమై జగనన్ననే మళ్లీ సీఎం చేయనున్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతాం.

–వీరకనెల్లూరు కోదండన్, వైఎస్‌ఆర్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి

లోక్ అదాలత్‌లో 109 కేసులు పరిష్కారం

నగరి: జూనియర్ సివిల్ మేజిస్ట్రేట్ కోర్టులో శనివారం న్విహించిన లోక్ అదాలత్‌లో 109 కేసులు పరిష్కారం కాగా రూ.17,21,285 సెటిల్‌మెంట్ చేశారు. నగరి ఇన్‌చార్జి జడ్జి సి.జానకి సమక్షంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో మొత్తం 109 కేసులు పరిష్కారమయ్యాయి. సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు, బ్యాంకు మేనేజర్లు, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సహకార సంస్థలతోనే మెరుగైన భవిష్యత్తు

నగరి: సహకారం ద్వారా రైతులకు మెరుగైన భవిష్యత్తు ఉంటుందని నగరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జి కేవీఆర్ కుమార్ అన్నారు. శనివారం 103వ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరి పీఏసీఎస్‌లో ఆయన సహకార పతాకాన్ని ఎగురవేశారు. సభ్యులతో సహకార ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సహకార సంఘాలు అంతర్జాతీయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయని తెలిపారు. సీనియర్ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి, బ్రాంచి సూపర్‌వైజర్ శ్రీకాంత్, సీఈఓ కె.తులసి పిళ్లై, తిరుమలరెడ్డి, కుమార్‌నాయుడు, గుణశేఖర్, తనికాచలం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.